# బాలల సమాచారం

అక్టోబర్ - డిసెంబర్ - 2022 సంచిక - 30




## నేటి బాలలు నేటి పౌరులు !


Equality and Inclusion for every child
Date : 19 November 2022

Equality and Inclusion for every child
Date : 19 November 2022
Venue : DWCDA, Kanuru
Child Rights Advocacy Foundation - CRAF



LAUNCH OF CHILDREN BELIEVE'S PARTNERSHIP
WITH CRAF AND SARDS &

LAUNCH OF CHILDREN BELIEVE'S PARTNERSHIP
WITH CRAF AND SARDS &



# చదువుకొని ఉన్నత స్థితికి చేరాలి



చిన్నతనంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చక్కగా చదువుకొని ఇష్టమైన రంగంలో ఉన్న స్థితికి చేరుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్ధసారధి ఆకాంక్షించారు. గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో బాలల దినోత్సవం, అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవ కార్యక్రమాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ అమరావతి, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా జడ్జి పార్ధసారధి మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్‌కు బానిస కారాదన్నారు. సంరక్షణ అవసరమైన బాలలపై బాలల సంక్షేమ సమితి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా ఉంటారని చెప్పారు. విద్య ఒక్కటే అభివృద్ధి చెందడానికి మార్గమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ఉన్నతస్థానాల్లోని వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. డీఎల్ఎస్ఏ సెక్రెటరీ రత్నకుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవాధికార సంస్థ అవసరమైన న్యాయ సహకారాన్ని అందిస్తుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ బాలలంటే అమితమైన ఇష్టం ఉన్న నెహ్రూ భారతదేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. ఈ సందర్భంగా యోగలో పతకాలు సాధించిన విశ్వనాథరెడ్డి, మాథ్స్ ఒలింపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మీని ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమం ఐసీడీఎస్ పీడీ మనోరంజని ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమీల రాణి, సిస్టర్ డియాన్, బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ కో–ఆర్డినేటర్ తిరుపతిరావు, క్రాఫ్ పీడీ డాక్టర్ పి. ఫ్రాన్సీస్ తంబి, బాలల పరిరక్షణ అధికారిణి దుర్గ, ఎంఈవో ఖద్దూస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం - ఏలూరు



16.11.2022న బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా ఆదరణ మరియు సంరక్షణ అవసరమైన బాలలను గుర్తించే విధానలపై గ్రామ మరియు వార్డు సెక్రటరీ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక యం.పి.డి.ఓ హాల్ ఏలూరు నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ సంయుక్తల ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు అయిన డా॥ జె. రాజేంద్ర ప్రసాద్ గారు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అధ్యక్షురాలుగా బాలల సంరక్షణ అధికారణి డా॥ సిహెచ్. సూర్య చక్రవేణి గారు వ్యవహతిస్తూ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మరియు గ్రామ సచివాలయ వ్యవస్థలో వార్డ్ వెల్ఫేర్ మరియు మహిళా కార్యదర్శులు మరియు ఎ.యన్.యం లు నిర్వహించాల్సిన విధులను తెలియజేసినారు. అలాగే దత్తత చట్టంలో ఉన్నటువంటి అంశాలు గురించి ప్రస్తావించినారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అయిన డా॥ జె. రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో బాలలకు సంబంధించిన హక్కుల పరిరక్షణకు గ్రామ సచివాలయాలు వ్యవస్థ ఉంది కాబట్టి ప్రతి పిల్లవాడికి పొందాల్సిన పథకాలను మరియు అలాగే అవసరతలో ఉన్నటువంటి పిల్లలకు ఏ విధంగా సహాయం అందించవచ్చు అనే అంశాలను తెలియజేసినారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు కూడా ఉన్న ప్రతి ఒక్కరూ కూడా సమన్వయంతో పనిచేసినప్పుడే పిల్లలకు బంగారు భవితను ఇవ్వొచ్చని తెలియజేసినారు.

యం.పి.డి.ఓ బి. ప్రణవి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బాలల యొక్క అభ్యున్నతకి ప్రణాళిక బద్ధంగా ముదుకు వెళ్ళితే బాలలకు మంచి భవిష్యత్ అందించగలమని తెలియజేసినారు. డి. వెంకటేశ్వరరావు బాలల సంక్షేమ సమితి మాట్లాడుతూ బాలల సంక్షేమ సమితి బాలల కోసం ఏ విధంగా పనిచేస్తుంది అనే అంశాలను తెలియజేసినారు. టి.యన్ స్నేహన్ గ్రామ సచివాలయ (జిల్లా కో-ఆర్డినేటర్) మాట్లాడుతూ వనరబుల్ చిల్డ్రన్ కి సంబంధించి ప్రతి సచివాలయాల్లోను సర్వే నిర్వహించాలని ఆ సర్వేకి సంబంధించిన నివేదికను డిస్ట్రిక్ట్ కమిటీ మోనేటరింగ్ చేస్తారని తెలియజేసినారు. అదే విధంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి పిఓయన్ఐసి జి. రాజేష్ మాట్లాడుతూ బాల్య వివాహల చట్టాలు గురించి చైల్డ్ లేబర్ గురించి తెలియజేసినారు. అదే విధంగా పిల్లలు లేని తల్లిదండ్రులు ఎవరైన కూడా చట్టప్రకారం దత్తత తీసుకోవాలని అలాగే దత్తతప ఎవ్వరికైన కావాల్సి ఉంటే www.cara.nic.in website నందు అప్లై చేసుకోవాలని తెలియజేసినారు. ఈ దత్తతకు సంబంధించి ఏమైన సలహాలు సూచనలు కావాల్సిన వారు 08812-249883 సంప్రదించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మరియు సచివాలయాల సిబ్బంది సుమారు 250 మంది పాల్గొన్నారు.



# గుంటూరులో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రచారోద్యమం




గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్ పేట గ్రామములో, తుళ్లూరు మండలం, నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండ వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో నోబెల్ శాంతి పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి పిలుపు మేరకు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో “బాల్య వివాహ రహిత భారతదేశం” అనే అంశంపై అవగాహన చైతన్య కొవ్వొత్తు ర్యాలీ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ కిరణ్ మాట్లాడుతూ ఈ రోజు ఈ చైతన్య క్యాంపెయిన్ ద్వారా మహిళలకు, గ్రామ సంఘ నాయకులకు బాల్య వివాహం వలన జరిగే అనర్థాలు తెలుస్తాయని, వివాహ వయస్సు అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్ససరాలు నిండి ఉండాలని, వై.యస్.ఆర్. కళ్యాణమస్తు పథకం ద్వారా బాల్య వివాహాలను నివారించవచ్చని, బాల్య వివాహం చేసుకుంటే భవిష్యత్ అంతా శూన్యమని, మనం అనుకున్న లక్ష్యాలను సాధించలేము అని, బాల్య వివాహం చేసుకుంటే పెద్ద పెద్ద బాధ్యతలు నెత్తిన పడతాయని, బాల బాలికలు శ్రద్ధగా చదువుకోవాలి ఆకర్షణలకు దూరంగా ఉండాలి, మంచి లక్ష్యం ఏర్పర్చుకొని అది చేరుకోవాలని సూచించారు. ఎవరైనా బాల్య వివాహం తలపెడితే బాల్య వివాహ నిషేధ అధికారులు గ్రామ సెక్రటరీ అంగన్‌వాడి సూపర్వైజర్ తహసిల్దార్ సి.డి.పి.ఓ,ఆర్.డి.ఓ, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ తెలియ చేయాలని అలాగే ఉచిత టెలిఫోన్ నెంబర్లు చైల్డ్ లైన్ 1098, పోలీస్ 100, మహిళా సంరక్షణ 181, హెల్ప్ లైన్ నెంబర్లుకి ఫోన్ చెయ్యాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు చైతన్య క్యాంపెయిన్ ద్వారా మహిళలకు, గ్రామ సంఘ నాయకులకు బాల్య వివాహం వలన జరిగే అనర్థాలు తెలియజేశారు.



# కృష్ణాజిల్లాలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రచారోద్యమం

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో గల 7 బాలల స్నేహ గ్రామాలు అయిన అడవినెక్కల, నెక్కలం గొల్లగూడెం, రాజవరం, కనసానపల్లి, పోతవరప్పాడు, సింహాద్రి అప్పారావు పేట, వడ్లమాను గ్రామాలు మరియు కృష్ణాజిల్లా, గన్నవరం మండలంలో 7 బాలల స్నేహ గ్రామాలు మరియు అర్బన్ వార్డ్ వైయస్సార్ కాలనీలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు జరగకుండా ఉండాలని అని ఈ యొక్క 14 గ్రామాలు అర్బన్‌వార్డులో మహిళ అధికారులతో కలసి కొవ్వొత్తులతో గ్రామాలలో వీధి వీధి తిరుగుతూ బాల్య వివాహాలపై ప్రజలకు అవగహన కల్పించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో మాదలవారి గూడెం గ్రామ సర్పంచ్ బుద్దాల లయప్రసన్న మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం ద్వారా బాలికలు వారి జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారు అని వారి బంగారు భవిష్యత్తుకు ఎదుగుదలకు ఆగిపోతుంది కాబట్టి బాల్య వివాహాలు జగరకుండా చూడవలసిన బాధ్యత అందరికి ఉంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం గ్రామ మహిళ అధికారి మాట్లాడుతూ బాలికలకు చిన్న వయస్సులో చదువు మధ్యలోనే మాన్పించి తల్లిదండ్రులు బాల్య వివాహలు చేయడం వలన పలు సమస్యలు బాలికలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి బాల్య వివాహం వలన అత్యంత చిన్న వయసులో గర్భం దాల్చడం వంటి దుష్పరిణామాలు తల్లి, బిడ్డ మరణానికి దారితీయవచ్చు అని బాల్య వివాహలు జరగకుండా చూసుకోవాలి అని తెలియజేస్తారు.

# ఏలూరు జిల్లాలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రచారోద్యమం




ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం, ఏలూరు మండలం, పెదవేగి మండలం, పెదపాడు మండలంలోని 15 గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారతదేశం అనే అంశంపై కొవ్వొత్తులను వెలిగించి అవగాహన ర్యాలి నిర్వహించడం జరిగింది.

వంగూరు గ్రామంలో నోబెల్ శాంతి

పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి పిలుపు మేరకు క్రాఫ్ వారి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చీలి రూతు మాట్లాడుతూ మన గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. చోదిమెళ్ళ వార్డు ఏరియాలో బాల్య వివాహ రహిత భారతదేశం అనే అంశంపై ఏరియాలో మహిళలతో కలిసి కొవ్వొత్తులను వెలిగించి




అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సంరక్షణ కార్యదర్శి జి. అమ్ములు మాట్లాడుతూ బాలికలకు 18 సం॥రాలు అబ్బాయికి 21 సం॥లు నిండిన తరువాత మాత్రమే వివాహాలు చేయడం మంచిదని బాలలు ఆరోగ్యంవంతంగా ఉంటారని చిన్న వయస్సులో బాల్య వివాహాలు చేయకుడదని తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు.

కొప్పాక గ్రామంలో బాల్య వివాహల రహిత గ్రామంగా ఉండాలంటే మనందరం అవగాహనలు కలిగి ఉండాలని డ్వాక్రా సిఎ డి. వెంకటేశ్వరమ్మ బాలలకు, తల్లిదండ్రులకు వివరిస్తూ గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అమ్మపాలెం గ్రామంలో బాల్య వివాహాల రహిత దేశం అంశంపై మహిళలు, బాలికలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించుట జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న డ్వాక్రా సిఎ యస్. సీతమ్మ మాట్లాడుతూ మన గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా కాపాడవలసిన బాధ్యత మన అందరిది. బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి పిల్లలకు చిన్న వయస్సు నుంచే తెలియజేయాలని వివరించారు.

జాలిపూడి గ్రామంలో బాల్య వివాహ రహిత దేశం అనే అంశంపై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సభ్యురాలు, వార్డు మెంబర్ మాట్లాడుచూ మన గ్రామంలో బాల్య వివాహాలు నిరోధించాలంటే మనందరి కృషి ఎంతో అవసరమని ఎవరైనా చిన్న వయస్సులో బాల్య వివాహాలు చేస్తుంటే 100 పోలీస్ వారికి, 1098 చైల్డ్ లైన్ వారికి సమాచారం అందించాలని ర్యాలీలో అవగాహన కల్పించుట జరిగింది. చాటపర్రు గ్రామంలో మహిళలు బాలికలతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ బాల్య వివాహ రహిత గ్రామంగా, భారతదేశంగా తీర్చిదిద్దాలంటే మనందరము కృషి చేయాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్ జి. పద్మ మాట్లాడుచూ మా గ్రామంలో చిన్నవయస్సులో బాల్య వివాహం చేసినట్టు తెలిస్తే వారి సమాచారం 1098 చైల్డ్ లైన్ వారికి తెలియజేయాలని ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని వివరించారు.

వేగవరం గ్రామంలో బాల్య వివాహ రహిత దేశంగా తీర్చిదిద్దాలంటే ముందుగా మన గ్రామంలో బాల్య వివాహాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ జి. వెంకట రమణ మాట్లాడినారు. బాల్య వివాహాల వలన బాలికలు శారీరక, మానసిక అభివృద్ధిని కోల్పోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలో మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, బాలికలు, క్రాఫ్ సిబ్బందిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల వారోత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :




బాలల దినోత్సవం మరియు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా యూనిసెఫ్ సార్ట్స్ ఎఐఐబి స్వచ్ఛంద కార్పొరేషన్ వారి సౌజన్యంతో జన చేతన ఆధ్వర్యంలో పాలకొండ పెద కాపు వీధి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జన చేతన కార్యదర్శి, ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ ఉత్తరాంధ్ర రీజనల్ కన్వీనర్ బగాది శశిభూషణ చౌదరి మాట్లాడుతూ భారతదేశం ప్రప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు, అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక (యు ఎన్ సి ఆర్ సి) 1989 నవంబర్ 20న సందర్భంగా నవంబర్ 14 నుండి 20 వరకూ వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. వారం రోజులు పాటు విద్యా సంస్థలు, సచివాలయంలు, అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సంఘాలుకు పలు కార్యక్రమాల ద్వారా బాలల హక్కులపై చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు జామి రవి మాట్లాడుతూ ఛాఛా నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా దేశం మొత్తం జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం విజయవాడకి చెందిన క్రాఫ్, ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ సంయుక్తంగా రూపొందించిన గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలతో నృత్య పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. మల్లేశ్వరరావు, వేణుగోపాలరావు, గద్దెయ్య, సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి శ్రీ దుర్గ, ఫెసిలిటేటర్ ఎం. సరస్వతి పాఠశాల బాలలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్గదర్శి, శ్రీకాకుళం :



జాతీయ బాలల దినోత్సవం మరియు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా మహిళా మార్గదర్శి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ మరియు ఏపీ ప్రో చైల్డ్ గ్రూప్ సంయుక్తంగా రూపొందించిన గోడపత్రికను జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పథక సంచాలకులు శ్రీమతి కె. అనంతలక్ష్మి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మార్గదర్శి డైరెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది ఐసిపిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మునాయుడు, సిబ్బంది, వివిధ ప్రాజెక్టుల సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, వన్ స్టాఫ్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## కేసలి సంస్థ విజయనగరం :



నవంబర్ 14న జరపబడు బాలల దినోత్సవం సందర్భంగా విజయవాడ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారు బాలల కోసం రూపొందించిన గోడ పత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి గారి చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును బాలల స్నేహపూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వము పూర్తి స్థాయిలో సహాయ సహకారం అందిస్తుందని, బాలల విద్య, ఆరోగ్యం మరియు వారి అభివృద్ధి కోసము అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఉందని అధిక నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి, విద్యా కానుక, జగనన్న గోరు ముద్దలు, నాడు నేడు పనులు, కంటి వెలుగు మొదలగు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటునా్నరని తెలిపార. ఈ కార్యక్రమంలో భాగంగా కేసలి అప్పారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని బాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రస్థాయి మరియు జిల్లా స్థాయి అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, బాలలతో పనిచేసే స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిధులు, సంఘాలు సూచనలు, సలహాలు, సహకారంతో మరియు వారి సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు పూర్తి స్థాయిలో పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్. వి. రాజేష్, జిల్లా బాలల న్యాయ మండలి సభ్యులు వావిలపల్లి లక్ష్మణరావు, విజయనగరవం ఇంచార్జీ బాలల సంరక్షణ విభాగం అధికారి అరసవిల్లి నాయుడు, పాడేరు సిబ్బంది యాళ్ళ నాగరాజు, సంధ్య, వెంకటరావు, సత్తి అచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ :

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని ఐసిడిఎస్ పీడీ బి. శాంతకుమారి అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాలను జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమానత్వం సమ్మిళితం బాలల అందరికీ అందిద్దాం! అనే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ వివక్ష లేకుండా బాలలు అందరికీ బాలల హక్కులను అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చైల్డ్ రైట్స్ ఫోరమ్ జిల్లా చైర్మన్ పి. చిట్టిబాబు మాట్లాడుతూ బాలల హక్కులపై విస్తతమైన అవగాహన కల్పించాలని అన్నారు. బాలల హక్కులపై నవంబర్ 14 నుండి 20 వరకు డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్



ఆఫీసర్ అరసవిల్లి నాయుడు, శిశు గృహ మేనేజర్, సమాజ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ కో-ఆర్డినేటర్ కె. వరలక్ష్మి, డిబిఎస్‌యు సంస్థ ప్రతినిధి పి. శివప్రసాద్, పారా సంస్థ కో-ఆర్డినేటర్స్ ఎన్ వరప్రసాద్ ఆశా సంస్థ అధ్యక్షులు బొంగా భానుమూర్తి, యజ్ఞల విద్యాసాగర్ పాల్గొన్నారు. విజయనగరం అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి తోటపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులంతా దేశ నాయకులంతా వేషధారణలతో అలరించారు. నెహ్రూ చిత్రపటానికి ప్రీ స్కూలు చిన్నారులతో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ పూలమాలలు వేయించారు. నెహ్రూ గొప్పతనాన్ని చిన్నారులకు వివరించారు. కార్యక్రమంలో కార్యకర్తలు మంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :



భారతదేశ ప్రధమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 133వ జయంతి నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంస్థ చైల్డ్ రైట్స్ వారు రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి జి. గోపి ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి మరియు చైర్మన్ లీగల్ సెల్ శ్రీ కె.కె.వి. బులి కృష్ణ, సినీయర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బాలలందరికీ సమానత్వం, సమ్మిళితం మరియు వివక్ష లేకుండా బాలల హక్కులు అందిద్దాం అంటూ బాలల హక్కులు కాపాడటం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. సెక్రటరీ హరి, సి.యస్.ఓస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరం :




జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) చైల్డ్ రైట్స్ ప్రో గ్రూపు గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సంయుక్తంగా రూపొందించిన గోడ పత్రికను తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి. డా. కె. మాధవీ లత, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు శ్రీ మార్గాని భరత్ రామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ. ఎస్. అబ్రహం, రాజమండ్రి కమీషనర్ శ్రీ దినేష్ కుమార్, ఐ.సి.డి. ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయ కుమారి, చైల్డ్ లైన్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరమ్ సభ్యులు టి. మార్టిన్ సుధాకర్, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హ్యూమన్ రైట్స్ క్లబ్ సభ్యులు బేబీ, జాహ్నవి, పవిత్ర, మహి, సుగుణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :



ఏలూరు శాసనసభ సభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) భారతదేశ ప్రధమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 133వ జయంతి నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రో–చైల్డ్ గ్రూపు మరియు పశ్చిమ గోదావరి జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సంస్థలు సంయుక్తంగా రూపొందించిన గోడ పత్రికను ఏలూరు శాసనసభ సభ్యులు ఆళ్ళ నాని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ నాని మాట్లాడుతూ బాలలందరికీ సమానత్వం, సమ్మిళితం మరియు వివక్ష లేకుండా బాలల హక్కులు అందిద్దాం అంటూ బాలల హక్కులు కాపాడటం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఫోరం ప్రధాన కార్యదర్శి నేతల రమేష్‌బాబు మాట్లాడుతూ బిజీ షెడ్యూల్లో ఉండి కూడా సమయం కేటాయించి గోడ పత్రిక ఆవిష్కరించినందుకు ఎంఎల్ఏ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కోశాధికారి జాగర్లమూడి శివకృష్ణ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా కో ఆర్డినేటర్ ఎస్. రవి, పోలిమెట్ల మోజేస్, రాష్ట్ర మెడికల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశల వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ నెర్సు చిరంజీవి, డిప్యూటి మేయర్ గుడిదేసి శ్రీను, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, దౌలూరి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## యన్.టి.ఆర్. జిల్లా :



ఆపదలో ఉన్న బాలల రక్షణలు – బాలల హక్కుల పరిరక్షణ యువత పాత్ర కీలకం అని పిడి శ్రీమతి ఉమాదేవి అన్నారు. ది. 14-11-2022 కొత్తపేట కెబియన్ కాలేజీ జిల్లా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సమగ్ర బాలల సంరక్షణ పథకం, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్, చైల్డ్ లైన్ – 1098, కెబియన్ కాలేజి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు మరియు బాలపపై జరుగుతున్న హింసను నివారించుటకు యువతగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

ముఖ్య అతిధులు పి.డి. ఉమాదేవి మాట్లాడుతూ బాల్య అమూల్యం అని, బాలలందరు ఆనందంగా ఎదిగే సమాజాన్ని కలసి నిర్మించాలని కోరారు. సిడబ్ల్యుసి సభ్యులు శ్రీమతి రాధ కుమారి మాట్లాడుతూ బాలలు – యువతి నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. శ్రీపతి జగదీష్‌బాబు సైకాలజిస్ట్ & మోటిలేటర్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో బాధ్యత అనే అంశంపై ప్రసగించారు. కెబియన్ కాలేజీ సైకాలజిస్ట్ శ్రీమతి దేవిరెడ్డి కళ్యాణి మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలల రక్షణలో యువత పాత్ర అనే అంశంపై ప్రసగించారు. కార్యక్రమ విశిష్ట అతిధి కెబియన్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ శ్రీ పి.యల్. రమేష్ మాట్లాడుతూ ఇటువంటి సెమినార్లు యువతకు చాలా అవసరం అని, ఎవరైనా, ఎక్కడైనా ఆపదలో

ఉంటే స్పందించే అలవాటు చేసుకొని వారిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా॥ యల్.వి. రావు యూవతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర బాలల సంరక్షణా పథకం డిసిపిఓ శ్రీమతి రమా చైల్డ్ లైన్ - 1098 జిల్ల కో-ఆర్డినేటర్ అరవ రమేష్, ఐసిడియస్, సిడిపిఓ - I & II శ్రీమతి. మంగమ్మ, శ్రీమతి నాగమణి డిసిపియు సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది కెబియన్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

## ప్రకాశం జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ :



అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం (14-20 నవంబర్ 2022) సందర్భంగా స్పందన హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ విజయవాడ వారు రూపొందించిన గోడ పత్రికను ప్రకాశం జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ ఏ.ఎస్.దినేష్ కుమార్ గారు, జాయింట్ కలెక్టర్ అభిజిత్ కిషోర్ గారు, బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వేము. రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. అంతర్జాతీయ బాలల హక్కుల వడంబడిక ప్రకారం ఐక్యరాజ్య సమితిలో బాలల హక్కులను కాపాడుతామని మనం 1992లో సంతకం చేయడం జరిగింది, నవంబర్ 14 భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మరియు నవంబర్ 20 అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు జరుపుకుంటున్నాం అని జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కులును కాపాడి పిల్లల అభివృద్ధికి పాడుపడాలన్నారు, పిల్లల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీవో ఓబులేసు, పంచాయితీరాజ్ అధికారి నారాయణ రెడ్డి, డీఈవో విజయ్ భాస్కర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారి ధనలక్ష్మి, మెప్మా పిడి రవి, డిఆర్డిఏ పిడి బాబూరావు, డిఎంహెచ్వో రాజ్యలక్ష్మి, బాలల సంరక్షణ అధికారి ప్రమోద్ కుమార్, రూరల్ సీడీపీఓ మల్లేశ్వరి, సుధామారుతీ, డీసీసి సరళ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ :



బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా నెల్లూరు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో గోడపత్రిక రిలీజ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం పొదలకూరు రోడ్డులోని నవజీవన సమస్త కార్యాలయము నందు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయరాజ్ గారు మాట్లాడుతూ జిల్లాలో బాలికలపై అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నవి వీటిని అరికట్టాలని అదేవిధంగా బాల్య వివాహాలు కూడా జిల్లాలో తెలియకుండానే చాప కింద నీరులాగా ప్రవహిస్తూ ఉన్నవి కనుక దీనికి అధికారులు తక్షణమే చర్య తీసుకుని నిర్మూలన కార్యక్రమాలను చేపట్టాలని బాలబాలికలును సమానత్వంగా చూడాలని

పాఠశాల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బాల బాలికలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మన అందరిపైన ఉన్నది అని తెలియజేశారు అంతేకాకుండా చాలామందికి స్కూల్లలోని పిల్లలకు ప్రభుత్వము ఇస్తున్న పథకాలపై సరియైన అవగాహన కల్పించాలి బాల బాలికలను స్నేహపూర్వకంగా చూడాలని వారి అభివృద్ధికి పెద్దలమైన మనమంరము కృషి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండి సిఆర్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఇసుకల జయరాజ్ జిల్లా సమన్వయకర్త దువ్వూరి రంగయ్య సురేఖ బిందు కొమ్మల కృష్ణయ్య టీచర్ మరియు నవజీవన సమస్త సిబ్బంది పాల్గొనడం అయినది.

బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు బాలల వారోత్సవాలు జరుగుతాయని కావలి ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ శీనానాయక్, తహాశీల్దార్ మాధవరెడ్డి ద్వారా ప్రో చైల్డ్ గ్రూప్ మరియు ఎన్డిసిఆర్ఎఫ్ సంయుక్తంగా ముద్రించిన సమానవత్వం – సమ్మిళితం బాలలందరిని ఆదరిద్దాం అనే గోడపత్రికను వివిధ స్వచ్ఛంద సేవాసంస్థల నిర్వాహకులతో కలిసి సి.ఎ.సి.యల్ నెల్లూరు జిల్లా కన్వీనర్ మొహమ్మద్ అబ్దుల్ అలీం ఆవిష్కరించారు. అనంతరం ఆర్డిఓ శీనానాయక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు బాలల దినోత్సవ వారోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. నెహ్రూకు పిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకని వారం రోజుల పాటు ఈ వారోత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుందని తెలిపారు. తహశీల్దాఊ మాధవరెడ్డి మట్లాడుతూ పిల్లలందరు పనులకు వెళ్ళకుండా బడులకు వెళ్ళాలని తల్లిదండ్రులు శ్రద్ధతో పిల్లలను బడికి పంపించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని దీనికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవాసస్థలు, నాయకులు పాల్గొన్నారు.



## కర్నూలు జిల్లా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ :




బాలల దినోత్సవం పురస్కరించుకుని 14-11-2022వ తేది కర్నూలు జిల్లా గ్రంధాలయంలో కర్నూలు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరమ్ వారి సహాయంతో బాలల వారోత్సవాలు వాల్ పోస్టర్‌ను గౌరవనీయులైన యం.పి. సంజీవ్ కుమార్ గారు మేయర్ వై.బి. రామయ్య, గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ వారి చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఫోరమ్ సెక్రటరీ బత్తుల చిన్నయ్య, ప్రెసిడెంట్ కె. విజయరాజు, మద్దిలేటీ గారు, లెనిన్ గారు, రవికుమార్ పాల్గొన్నారు.

# ఏలూరుజిల్లాలో బాలల సమానత్వం - సమ్మిళితంపై ప్రచారోద్యమం



ఏలూరు జిల్లాలోని నాలుగు మండలాల్లోని 15 బాలల స్నేహ గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించు భాగంలో మొదటిరోజు 15 బాలల స్నేహ గ్రామాలలోని గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి వారి చేతులమీదుగా చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారు ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించుట జరిగింది.

పెదవేగి మండలం, వంగూరు బాలల స్నేహ గ్రామంలో గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ చీలి. రూతు చేతుల మీదుగా సమానత్వం – సమ్మిళితం అందరికి అందిద్దాం అనే గోడ పత్రికను ఆవిష్కరించుట జరిగింది.

ఈ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చీలి రూతు మాట్లాడుచు మా గ్రామంలో బాలల హక్కులను కాపాడుటలో గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మా గ్రామంలోని అవసరతలోఉన్నా, సమస్యలలో ఉన్న, ఇబ్బందులలో ఉన్న బాలల కోసం వారి హక్కుల కోసం పనిచేస్తున్న క్రాఫ్ వారు మా గ్రామంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందని వివరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల విషయంలో వివక్షత చూపకూడదని ఆడ పిల్లను, ఒకలాగు మగ పిల్లవాడిని ఒకలాగ వ్యత్యాసం చూపకూడదని వారిని సమానత్వంగా చూస్తు ఇద్దరిని సమానంగా చదివించి వారు కోరుకున్న రంగాలలో వారికి ప్రాధాన్యతను కల్పించే విధంగా అవగాహన కలిగి ఉండాలని వివరించారు.

పెదవేగి మండలం, బోగాపురం గ్రామంలోని గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ డి. రమేష్‌బాబు చేతుల మీదుగా సమానత్వం – సమ్మిళితం అందరికి అందిద్దాం అనే గోడపత్రికను ఆవిష్కరించుట జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ డి రమేష్‌బాబు మాట్లాడుతూ బాలలకు అందించవలసిన పూర్తి సహకారం బాలల రక్షణ కమిటీ సభ్యుల బాధ్యత అని వారి హక్కులకు భంగం కలగకుండా వారి హక్కులను కాపాడుటలో మేము పూర్తి సహకారం అందిస్తామని వివరించారు. గ్రామంలోని బాల బాలికలు చదువుపై దృష్టి పెట్టి మంచి ఉన్నత స్థానాలను అందిపుచ్చుకోవాలని బాల బాలికలు మంచి ఆలోచనలు కలిగి ఉండి బాల బాలికలు ఇద్దరు సమానమే అనే భావంతో అన్ని రంగాలలో ముందుకు వెళ్ళేలా విద్యారంగంలో పోటీ పడాలని సూచించారు. అవగాహన కార్యక్రమ గోడపత్రికలను గ్రామంలోని ప్రధాన సెంటర్‌లలో, బడి దగ్గర అంగన్‌వాడీ సెంటర్‌లో అంటించడం వలన ప్రజలు చదువుకుని వారు అవగాహనలు పెంచుకుంటారని తద్వారా పిల్లల తల్లిదండ్రులలో మార్పు వస్తుందని ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ టీచర్స్, మహిళా సభ్యులు, బాలలు పాల్గొన్నారు.



# వేధింపులు - హింస ఎదుర్కొనటం ఎలా ? అవగాహన సదస్సులు

ఏలూరు జిల్లాలోని నాలుగు మండలాల్లో 15 బాలల స్నేహ గ్రామాలలో దెందులూరు మండలం, పెదవేగి మండలం, ఏలూరు మండలం, పెదపాడు మండలంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గ్రామ మహిళా పోలీసు, స్కూల్ ప్రధానోపాధ్యాయుల వారి సహకారంతో బాలికల వేధింపులు మరియు హింసపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది.




దెందులూరు మండలం, వేగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 8వ తరగతి, 9వ తరగతి బాలికలకు వేధింపులు మరియు హింసపై గ్రామ మహిళా పోలీస్ కె. నాగ వెంకట లక్ష్మి మాట్లాడుచు బాలికలు ముఖ్యంగా వేధింపులు ఎన్నిరకాలు వాటి వలన బాలికలకు ఎదురయ్యే నష్టాల గురించి తెలుసుకోవాలి. మానసిక వేధింపులు, శారీరక వేధింపులు, లైంగిక వేధింపులు బాలికలను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. బాలికలు వాటి నుంచి ఎదుర్కొవాలంటే ముందుగానే వేధింపులపై అవగాహన పెంచుకోవాలి అని వివరించారు. ఆడపిల్లలపై ఎవరైన తెలిసిన, తెలియని వ్యక్తులు చేతులు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు వెంటనే వారి నుంచి తప్పించుకుని మీ దగ్గర్లో ఉన్న పెద్దలకి లేదా తల్లితండ్రులకు తెలియజేయాలి. బాలికలకు ప్రధానంగా చదువు అనే ఆయుధం చాలా ముఖ్యమని తెలుసుకోవాలి. ఎన్ని ఆటంకాలు ఎదురయిన చదువుని పూర్తిగా కొనసాగించి ఉన్నతస్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రతి ఆడపిల్ల ఆలోచించాలని వివరించారు.




ఏలూరు మండలం, చొదిమెళ్ళ వార్డులోని ఎం.పి.యు.పి. స్కూల్ నందు హెచ్.ఎమ్. డి. రవికుమార్ అధ్యక్షతన బాలికలకు బాలిక వేధింపు మరియు హింసపై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొన్న వార్డు సచివాలయ మహిళా పోలీసు ఎస్. అమ్ములు మాట్లాడుతూ బాలికలపై జరిగే వేధింపులు హింస గురించి ప్రతి ఒక్కరు అవగాహనలు పెంచుకోవాలి, మనకు సమస్య వచ్చినపుడు పరిష్కారానికి మార్గాలను వెతుకుటకంటే సమస్య మన దగ్గరకు రాకుండా జాగ్రత్తలు వహించవలసిన బాధ్యత మన అందరిపైన ఉందని తెలుసుకోవాలని బాలికలకు తెలియజేసారు.

విద్యార్థినులు తల్లితండ్రులను, బడిలో ఉపాధ్యాయులను గౌరవించడం నేర్చుకోవాలి పిల్లలు స్నేహ భావంతో

ఉండాలి. పిల్లలు ముఖ్యంగా మంచి స్పర్శ, చెడు స్పర్శ గురించి తెలుసుకున్నప్పుడు ఎవరైనా మనల్ని శారీరకంగా వేధిస్తున్నపుడు గ్రహించి వెంటనే వారి నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు వెంటనే చైల్డ్ లైన్ – 1098, లేదా 100 పోలీస్ వారికి ఉపాధ్యాయుల వారికి తెలియజేయాలని వివరించారు. స్కూల్ హెచ్.ఎమ్. డి. రవికుమార్ మాట్లాడుచు పిల్లలు ప్రధానంగా సమస్యల నుండి ఎదుర్కొవాలంటే చదువు చాలా ముఖ్యం. చదువు




వల్ల పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. చదువు మనకు విలువ పెంచుతుంది, చదువు మనకు గౌరవాన్ని ఇస్తుంది. అందువల్ల పిల్లలందరు సక్రమంగా బడికి వచ్చి చదువుకోవాలని బడి మధ్యలో మానివేయడం వల్ల తల్లితండ్రులు తమ పిల్లల్ని పనికి పంపించాలని లేదా, చిన్న వయస్సులో పెళ్ళి చేయాలనే ఆలోచనలు వస్తాయి. అలాంటప్పుడు బాల్యంలో సంతోషం కోల్పోతారు. ఈ విషయంపై అందరు అవగాహన కలిగి ఉండాలని పిల్లలకు సూచించారు.




ఏలూరు మండలం, మోతేవారి తోట ఏరియాలోని సుబ్బమ్మదేవి నగర పాలకోన్నత పాఠశాల నందు స్కూల్ హెచ్.ఎమ్. బి. కుటుంబరావు అధ్యక్షతన బాలికలకు వేధింపులు మరియు హింసపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న మహిళా పోలీసు యల్. ఫ్లోర మాట్లాడుచు బాలికలు తెలుసుకోవలసిన ప్రధాన అంశం వేధింపుల నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై ఎక్కువగా అవగాహనలు పెంచుకోవాలని వివరించారు. మనకు తెలియని వ్యక్తులు మనపై చేతులు వేసి మనల్ని హింస పెడుతున్నప్పుడు వారి నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోవాలి పిల్లలపై లైంగిక వేధింపులు, శారీరక వేధింపులు కాక మానసిక వేధింపులు జరుగుతున్నప్పుడు వెంటనే తల్లిదండ్రులకు మీకు తెలిసిన పెద్దలకు, లేదా మీకు ఇష్టమైన, నమ్మకమైన స్నేహితులకు తెలియజేసి వేధింపుల నుంచి ఎదుర్కొవాలని పిల్లలకు సూచించారు.

ఏలూరు మండలం, జాలిపూడి గ్రామంలోని ఎం.పి.యు.పి. స్కూల్ నందు బాలికలకు బాలిక వేధింపు మరియు హింస అనే అంశంపై అవగాహన కల్పించుట జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న గ్రామ మహిళా పోలీసు బి. అపర్ణ మాట్లాడుతూ ముఖ్యంగా చిన్న పిల్లలను వేధింపులకు గురి చేస్తున్నారని వాటి నుంచి కాపాడుకోవాలంటే పిల్లలు తెలియని వ్యక్తుల మధ్యకు వెళ్ళకుండా ఉండాలంటే ముందుగా మనకు మనం జాగ్రత్తలు పాటించాలని వివరించారు. బాలికలు ముఖ్యంగా చదువుపై ఆశక్తిని పెంచుకుని అనుకున్న రంగాలలో రాణించాలని, వేధింపులకు గురి కాకుండా తమకు, తాము కాపాడుకోవాలని అలాంటి అవగాహనలు పెంచుకోవాలని పిల్లలకు అర్థమయ్యే విధంగా వివరించారు.

# బాలల రక్షణ యంత్రాంగాలపై ప్రచారం



కృష్ణాజిల్లా గన్నవరం మండలంలోని ఏడు బాలల స్నేహ గ్రామాలైన ముస్తాబాద్ సావరగూడెం, సూరంపల్లి, మాదలవారి గూడెం, పురుషోత్తంపట్నం, కొండపావులూరు, గోపవరపుగూడెం గ్రామాలలో, ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని వైయస్సార్ కాలనీ అర్బన్ వార్డ్ మరియు ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలంలోని బాలల స్నేహ గ్రామాలైనా అడవినెక్కలం, నెక్కలం గొల్లగూడెం, సింహాద్రి అప్పారావుపేట, రాజవరం, వడ్లమాను కనసనపల్లి, పోతవరప్పాడు గ్రామాలలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న బాలలను మనం రక్షించవచ్చు! అనే కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్తాబాద్ గ్రామం మహిళా సంరక్షణ కార్యదర్శి కే. దీప్తి మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజున బాలల హక్కుల రక్షణ యంత్రంగాల గురించి పొందుపరచి బాలల రక్షణాంతరంగాలు ఏమేమి ఉన్నాయో ఎలా పనిచేస్తాయో తెలియజేస్తూ బాలల రక్షణకు భంగం వాటిల్లితే సంబంధిత అధికారులకు అనగా చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, ఉమెన్ హెల్ప్ లైన్ 181, నెంబర్లకు ఫిర్యాదు చేసి బాలల రక్షణకు అండగా ఉందామని తెలియజేసారు.

సూరంపల్లి గ్రామంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యదర్శి కె. పద్మశ్రీ మాట్లాడుతూ చైల్డ్ లైన్ అనేది "1098" అనే ఉచిత టెలిఫోన్ నెంబర్ను నిర్వహిస్తుందని. ఇది బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆ కష్టాల నుంచి విముక్తి కలుగచేయడానికి ఏర్పాటు చేయబడిందని కాబట్టి ప్రజలు ఎవరైనా బాలల ఇబ్బందుల్లో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు 1098 అనే ఉచిత నెంబర్ను, పోలీస్ 100, ఉమెన్ హెల్ప్‌లైన్ 181 నెంబర్లకు ఫిర్యాదు చేస్తే వెంటనే రక్షణ చర్యలు చేపడతారని కావున వీటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో మీరు బాల్య వివాహ నిషేద అధికారికి తెలుపగలరు. గ్రామస్థాయిలో పంచాయితీ సెక్రటరీ, మండల స్థాయిలో సూపర్వైజర్ మరియు తాసిల్దార్ ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, డివిజినల్ స్థాయిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా సబ్ కలెక్టర్, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ బాల్య వివాహని చేత అధికారులుగా నియమించబడ్డారు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల పంచాయితీ బాలలు, బాలికలు, బాలల సంబంధిత కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యూత్ మెంబర్స్, మహిళా గ్రూప్ లీడర్స్, క్రాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# టోల్ ఫ్రీ నెంబర్లు స్టిక్కర్ ప్రచారోద్యమం




కృష్ణాజిల్లా గన్నవరం మండలంలోని బాలల స్నేహ గ్రామాలైన ముస్తాబాద్, సూరంపల్లి, మాదలవారి గూడెం, సవరగూడెం, కొండపావులూరు, పురుషోత్త పట్నం, గోపవరపు గూడెం, ఏన్టీఆర్ జిల్లా విజయవాడలోని వైయస్సార్ కాలనీ అర్బన్ వార్డ్ మరియు ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని 7 బాలల స్నేహ గ్రామాలు వడ్లమాను, రాజవరం, పోతవరప్పాడు, సింహాద్రి అప్పారావుపేట, నెక్కలం గొల్లగూడెం, అడవినెక్కలం, కనసనపల్లి గ్రామాలలో చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాలలపై వేధింపులు అరికట్టాలి అనే స్టిక్కర్ను అంటించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూరంపల్లి గ్రామ సర్పంచ్ పులపాక బాబురావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి బాలుడు ప్రతి బాలిక వారి హక్కులు పొందుకొనేలా మనందరం కలిసి పని చేద్దామని ఈరోజు ఈ స్టిక్కరింగ్ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలందరికీ బాలల రక్షణ యంత్రాంగాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది వారు అవగాహన పొంది ఎక్కడైనా ఎవరైనా బాలల హక్కులకు (బాలల రక్షణకు) ఆటంకం కలిగిస్తే వెంటనే 100, 181 నెంబర్లకు ఫిర్యాదు చేసేలా అవేర్నెస్ కలిగి ఉంటారని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామ అంగన్వాడి టీచర్ ఏ. అనిత మాట్లాడుతూ బాలల రక్షణ మనందరి బాధ్యత, ఆపదలో ఉన్న బాలల రక్షణ కొరకు ఈరోజు బాలలపై వేధింపులు అరికట్టాలి అనే ఈ స్టిక్కర్ను అంటించుట ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు జరుగుతోంది అని స్టాఫ్ చైల్డ్ అబ్యూస్ అనే నినాదంతో ఈ కార్యక్రమం



కొనసాగుతుందని కావున ప్రతి ఒక్కరూ బాలల రక్షణానంతరంగాలపై అవగాహన కలిగి పిలుపునియ్యడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమం ద్వారా బాలల రక్షణ యంత్రాంగాల గురించి పొందుపరిచి స్కూల్స్‌లో సమాజంలో కుటుంబాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం వలన ఆపదలో ఉన్న బాలల రక్షణ అనేది సాధ్యమవుతుందన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన క్రాఫ్‌కు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు అని తెలియజేస్తూ స్కూల్లోని బాలబాలికలకు బాలలపై వేధింపుల గురించి వాటి నివారణ చర్యలు గురించి హైస్కూల్ హెచ్ఎం గోవిందరాజులు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల పంచాయితీ బాలలు సంబంధ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు యూత్ సభ్యులు, గ్రూప్ లీడర్స్, వార్డ్ మెంబర్స్, క్రాఫ్ సిబ్బంది, క్రాఫ్ వాలంటీర్స్, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. ప్రభాకర్, పిల్లి దివ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# కృష్ణాజిల్లాలో బాలల రక్షణ అంశాలపై అవగాహన సదస్సులు



కృష్ణాజిల్లా, ఏలూరు జిల్లా, ఎన్.టి.ఆర్ జిల్లాలలో 14 బాలల స్నేహ గ్రామాలలో ఒక అర్బన్ వార్డులో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో మహిళలతో బాలల రక్షణ అంశాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు క్రాఫ్ సిబ్బంది కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని బాలల రక్షణ అంశాలు గురించి చర్చించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కలం గొల్లగూడెం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ విజయ కుమారి గారు గ్రామంలో బాలలు అందరు బడికి వెళ్ళెల చూసుకోవాలి అని వారి రక్షణ మన అందరి బాధ్యత అని వారు చిన్నతనం నుండే తల్లితండ్రులుగా మన బాధ్యతగా వారితో కొంత సమయం గడపాలి వారి ఆలోచనాలకు విలువ ఇవ్వాలి వారికి చిన్నతనం నుండే మంచి ఏది, చెడు ఏది గుర్తించే అవగాహన ఆలోచన వారికి తెలియజేయాలి. బాలలను చదువుకునేలా వారికి చదువుయొక్క విలువ తెలిసేల చదువు గొప్పదనం వారికి తెలియజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వడ్లమాను గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ మాట్లాడుతూ గ్రామంలో బాలలు వాహనాలు నడపడం, ప్రమాదకరమైన ప్రదేశాలలో ఆడడం వారికి ప్రమాదంగా ఉండే చోట ఉంటున్నారు. అలాంటి బాలలను రక్షణ కొరకు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఆటలు ఆడకుండా చూసుకోవాలి అలాగే బాలలు ప్రమాదకర అని గుర్తించేల తల్లిదండ్రులుగా వారికి తెలపాలి. బాలలు చిన్నతనం నుండి వారిని హింసించకుండా వారితో ప్రేమగా వారికి మంచి, చెడు తెలియజేసి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని వారికి సమాజంలో రక్షణ కలిగేలా పెంచాలి. వారికి చుట్టు వున్న పరిసరాలు యొక్క విలువలు అవగాహన కల్పించాలి. ఈ యొక్క కార్యక్రమంలో బాలల రక్షణ శిక్షణ కార్యక్రమంలో రాజవరం గ్రామంలో వాణి గారు మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులుగా ముఖ్యంగా తల్లి వారి రక్షత బాధ్యత తీసుకోవలసిన అవసరం మనది చిన్నతనం నుంచే పిల్లలు రక్షణ తీసుకోవాలి వారు బడికి వెళ్ళు సమయంలో బడిలో మన చుట్టు పరిసరాలలో మంచి అలవాట్లు తీసుకునేలా చూసుకోవాలి అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో పోతవరప్పాడు గ్రామంలో కె. శారమ్మ మాట్లాడుతూ నేడు మన ప్రభుత్వం బాలలకు సంబంధించిన రక్షణ కమిటీలు ఉన్నాయి వారికి ఆరోగ్యం, మంచి విద్య, వసతి కల్పించేల ప్రభుత్వం చూసుకున్నట్టుంది బాలలకు ఎలాంటి సమస్యలైన ఎదురైనప్పుడు బాలల రక్షణ సభ్యులకు తెలిపి బాలలను రక్షించాల్సిన బాధ్యత మనకు వుంది బాలలు చిన్నతనం నుంచే మంచి చెడు తెలుసుకోని వారిని మంచి వైపు అడుగులు వేసేలా చూసుకోవాలి బాలలను బాల కార్మీకులుగా మార్చకుండా వారిని పని నుండి దూరంగా బడికి వెళ్ళెల చూడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ –క్రాఫ్ మండల కో–ఆర్డినేటర్ గ్రామ బాలల రక్షణ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# వేధింపులు హింసపై మహిళ పోలీసులతో అవగాహన సదస్సులు



కృష్ణాజిల్లా, ఏలూరు జిల్లా, ఎన్.టి.ఆర్ జిల్లాలలో 14 బాలల స్నేహ గ్రామాలలో ఒక అర్బన్ వార్డులో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో 30 మంది బాలికలకు బాలలపై జరుగు హింస, వేధింపులు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాలలో బాలలు గ్రామ మహిళ కార్యదర్శి, క్రాఫ్ సిబ్బంది పాల్గొని బాలలపై జరుగు, హింస వేధింపులు గురించి బాలికలకు తగు జాగ్రత్తలు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడవినెక్కలం గ్రామంలో మహిళ కార్యదర్శి మాధవి బాలికలకు జరిగే హింస, వేధింపులు గురించి వివరిస్తూ బాలలపై నేరాలు, వేధింపులు జరిగినప్పుడు బాలల తల్లిదండ్రులకు, బాలల రక్షణ అధికారులకు తెలియజేయాలని బాలలను శారీరకంగా, లైంగికంగా వేధించటం బాలలను పనిలో పెట్టడం, బాల్య వివాహాలు చేయడంలాంటి నేరాలు మన చుట్టు వున్న పరిసరాలలో మనం చూస్తున్నాం. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మీరు స్పందించి బాలల రక్షణ యంత్రాంగాలుకు తెలియజేయాలి అని తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ, బాల్య వివాహ నిషేద అధికారి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వంటి బాలల రక్షణ యంత్రాంగాలు గురించి బాలలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వడ్లమాను మహిళ కార్యదర్శి రేవతి మాట్లాడుతూ బాలికలపై హింస, వేధింపులు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయి అని ఎక్కువగా 10 సం॥లోపు పిల్లలపై లైంగక వేధింపులు జరుగుతూ వున్నాయి. బాలికలుగా మనం మనతోటి బాలికలను కూడా వేధింపులు గురి అవుతున్నప్పుడు వారిని గమనిస్తూ పెద్దలకు తెలిపి పని పిల్లలను ఈ వేధింపుల నుండి రక్షించాలి. బాలికలపై జరిగే హింస, వేధింపులు ఆరికట్టటానికి ప్రభుత్వం ఎన్నో చట్టాలు తీసుకోని వస్తున్నా ప్లిలలపై నేరాలు ఆగడంలేదని బాలికలు మన చుట్టూ వున్న పరిసరాలు, వాతావరణం గ్రామంలో, వ్యక్తులను గమనిస్తూ జాగ్రత్తగా ఉండాలి అని బాలికలు ఈ వయస్సులో ప్రతి యొక్క విషయాన్ని వారి తల్లిదండ్రులతో తెలియజేసి జాగ్రత్తగా ఉండాలి అని జరిగిన కొన్ని సంఘటనలతో బాలలపై జరుగు మోసం, వేధింపులు గురించి వివరించారు.



ఈ కార్యక్రమంలో నెక్కలు గొల్లగూడెం గ్రామ బాలల సంరక్షణ కార్యదర్శి మాట్లాడుతూ పుట్టిన పిల్ల ఆడపిల్ల అయితే పుట్టిన పిల్ల నుండి బాలికలకు రక్షణ లేకుండా ఉంటుంది అని బాలికలు ఎప్పుడు ధైర్యంగా ఉండాలని సమాజంలో జరుగు సంఘటనలు తెలుసుకుంటూ చదువుకోని వారి రక్షణ చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ కోర్డినేటర్ పి. దివ్య, గ్రామ మహిళ సంరక్షణ అధికారులు గ్రామాలలో బాలలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సమానత్వంపై ర్యాలీలు

కృష్ణాజిల్లా, ఏలూరు జిల్లా, ఎన్.టి.ఆర్ జిల్లాలలో 14 బాలల స్నేహ గ్రామాలలో ఒక అర్బన్ వార్డులో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో గ్రామాలలో బాలల వారోత్సవాలలో చివరి రోజులో భాగంగా గ్రామాలలో బాలల సమానత్వంపై అవగాహన ర్యాలి నిర్వహించడం జరిగింది.




పోతవరప్పాడు గ్రామంలో బాలల వారోత్సవాలలో చివరి రోజులో భాగంగా ఉపసర్పంచ్ కె. శారమ్మ మాట్లాడుతూ బాలల హక్కులు ప్రతి ఒక్కరు గౌరవించాలి బాలల హక్కులు జీవించే హక్కు, రక్షించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు గురించి వివరిస్తూ ఈ కార్యక్రమంలో బాలలు పుట్టిన శిశువు నుండి జీవించే హక్కు ఉంటుంది అని, బాలలను రక్షించటం, వారికి రక్షణ ఇవ్వడం, వారు అభివృద్ధి చెందేల ఎలాంటి వివక్ష చూపకుండ వారిని ప్రోత్సహించాలి అని అలాగే బాలలకు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యులుగా చేయాలి అని ఈ కార్యక్రమంలో బాలల సమానత్వంపై మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో సింహాద్రి అప్పారావు పేట గ్రామంలో వాలంటీర్ రమేష్ మాట్లాడుతూ ఈ బాలల వారోత్సవాలలో ఈ వారం రోజులు బాలల సమానత్వం, బాలల రక్షణ యంత్రాంగాలు, బాలల రక్షణ అంశాలు, బాలల సంరక్షణ అంశాలపై మహిళలకు అవగాహన, బాలికలపై వేధింపులు హింస నుండి బాలికలను ఎలా రక్షణ ఇవ్వాలి బాలికలకు అవగాహన కల్పించటం ఇలా బాలల సంబంధించిన కార్యక్రమాలలో మన గ్రామ సభ్యులను పాల్గొనేల చేసి బాలల రక్షణ, సమానత్వం గురించి మనం కృషి చేయాలి బాలలను ప్రతి కార్యక్రమంలో సమాన భాగస్వామ్యం ఇవ్వాలి అని తెలపాలి.




కనసానపల్లి గ్రామంలో సర్పంచ్ రమణ మాట్లాడుతూ బాలలందరికీ సమానత్వం – సమ్మిళితం బాలలందరికి అందిద్దాం! బాలలపై ఎలాంటి వివక్ష లేకుండా, సమాన అవకాశాలు కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని, బాలలను వదిలివేయడం, శారీరకంగా, లైంగికంగా వేధించటం, బాలలను పనిలో పెట్టడం, బాల్య వివాహాలు జరిపించటం, ఇలాంటి అనేక నేరాలను మనం నిత్య సమాజంలో చుస్తున్నామని, ఇలాంటి నేరాలు జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని బాలలను వివక్ష లేకుండా సమానంగా చూడాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ సిబ్బంది, గ్రామ బాలల రక్షణ సంబంధిత కమిటీ సభ్యులు, బాలల పంచాయితీ బాలలు, ఆశా వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరుజిల్లాలో బాలల సమానత్వం - సమ్మిళితంపై ప్రచారోద్యమం



గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామములో, తుళ్ళూరు మండలం నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లో మరియు గుంటూరు 21వ డివిన్ పరిధిలోని కొండ వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో “బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బాలల దినోత్సవం పోస్టర్‌ను చేబ్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ కిరణ్ మరియు శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, పెదకాకాని మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు తుళ్లిమిల్లి శ్రీనివాసరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ కాంట్రగుంట్ల గురవయ్య, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు, కొప్పురావూరు గ్రామ సర్పంచ్ అలా సాంబశివరావు, తంగెళ్లమూడి గ్రామ సర్పంచ్ కిషోర్ బాబు, హాఫ్ పేట గ్రామ యంపిటిసి ఇసుకపల్లి సుందరరావు చేతుల మీద ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ సాహితీ కిరణ్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని, బాలలపై ఎలాంటి వివక్ష లేకుండా, సమాన అవకాశాలు కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని, బాలలను వదిలివేయటం, శారీరకంగా, లైంగికంగా వేధించటం, బాలలను పనిలో పెట్టడం, బాల్య వివాహాలు జరిపిచడం, బాలలను అమ్మి వేయటం ఇలాంటి అనేక నేరాలను మనం నిత్యం సమాజంలో చూస్తున్నామని, ఇలాంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని, బాలల హక్కుల గురించి అందరికీ తెలిసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిద్దామని ప్రభుత్వం వారు బాలల సంక్షేమం, ఆరోగ్యం భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అమ్మ ఒడి, విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు, కంటి వెలుగు వంటి



అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఇవి బాలల అందరికి అందే విధంగా చూడాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలల అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రతి కుటుంబంలో బాలల కోసం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని, నేటి బాలలు నేటి పౌరులుగా అభివృద్ధి చెందాలి అంటే వాళ్లకు కావాల్సిన కనీస అవసరాలు అందించాలని, కుల, మత మరియు జాతీయత విభేదాలు లేకుండా బాలల సమాన అభివృద్ధి కోసం పని చేయాలని, బాలలపై జరిగే వివిధ రకాల వివక్ష వేధింపుల గురించి అందరికి తెలియచేసి, వాటిని అరికట్టవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలుపుతూ, క్రాఫ్ వారు బాలల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు మన గ్రామంలో చేస్తున్నారని వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ కాంట్రగుంట్ల గురవయ్య మాట్లాడుతూ ఈ రోజు బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వాళ్లందరూ సంతోషంగా, ఆడుతూ, పాడుతూ వారి హక్కుటలను అనుభవిస్తూ, ఆనందంగా జీవించాలని కోరారు. నేటి సమాజంలో బాలలపై అనేక రకాల వివక్ష, తల్లిదండ్రులు పట్టించుకోవడం వలన చిన్న వయసులో మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ సమాజానికి, కుటుంబానికి ఇబ్బందిగా తయారవుతున్నారని, ఈ బాలల హక్కుల వారోత్సవాల్లో బాలల హక్కుల రక్షణ యంత్రాంగాల గురించి మరియు బాలలపై జరిగే వేధింపుల గురించి అందరికీ తెలిసే విధంగా కార్యక్రమాలు చేద్దామని కోరారు.



ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు, కొప్పురవూరు గ్రామ సర్పంచ్ ఆలా సాంబశివరావు, తంగెళ్లమూడి గ్రామ సర్పంచ్ జె. కిషోర్ బాబు, అనుమర్లపూడి గ్రామ సర్పంచ్ సుభాషిణి పాములు, శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు, స్రవంతి, మాధవి, శ్రావణి, గాయత్రి, శాంతకుమారి, పూజిత, షబానా, సుకన్య, సుమలత, ప్రియాంక, పల్లవి, సామ్రాజ్యం, పాల్ ప్రియాంక, ఆదిలక్ష్మి మరియూ సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు, పియంసి సభ్యులు, పంచాయితీ వార్డు మెంబర్, మరియా మరియు బాలల పంచాయతీ బాలలు పాల్గొన్నారు.

# బాలలను మనం రక్షించవచ్చు !



15-11-2022 గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామంలో చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం, బోరుపాలెం, వడ్డమాను, అనంతవరం, నెక్కల్లు గ్రామాలలో తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాలలో గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండా వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ - క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ఆపదలో వున్న బాలలను మనం రక్షించవచ్చు! అనే శీర్షికలో వ్నున కరపత్రాలను గ్రామంలోని బాలల పంచాయితీ బాలలచే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంచుతూ బాలల కోసం పనిచేసే రక్షణ యంత్రాంగాల గూర్చి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా (కంతేరు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి) మాట్లాడుతూ బాలలపై నేరాలు జరిగినప్పుడు దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి కంప్లయింట్ ఇవ్వవచ్చు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోను చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్ (బాలల సంక్షేమ పోలీస్ అధికారి) వుంటాడు. వీరు బాలల పట్ల మంచి దృక్పధం ప్రత్యేక సామర్థ్యంపై తర్ఫీదు పొంది వుంటారు. కావున వీరి సహాయంతో బాలలు గాని తల్లితండ్రులు గాని, సంరక్షకులు గాని ఏ ఇతరులైన బాలలను రక్షించేందుకు కంప్లయింట్ ఇవ్వవచ్చు అని తెలిపారు. అలాగే మన గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో బాల్య వివాహ నిషేద అధికారులకు తెలపాలని, వారు గ్రామస్థాయిలో పంచాయితీ సెక్రటరీ మండల స్థాయిలో ఐసిడియస్ సూపర్‌వైజర్ మరియు తహల్‌సిదారు ప్రాజెక్ట్ స్థాయిలో సిడిపిఓ రీజినల్ స్థాయిలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ లేదా సబ్ కలెక్టర్ జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్‌లను బాల్య వివాహ నిషేద అధికారులు అంటారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎ. వెంకటేశ్వరరావు (టీచర్) మాట్లాడుతూ 18 సం॥రాలలోపు వున్న బాలలందరూ తల్లితండ్రుల మీద ఆధారపడుతూ వుంటారు. బాలలకు అవసరమైన అన్ని అవసరాలు తల్లితండ్రులు తీర్చాల్సిందే కాని తల్లితండ్రుల పేదరికం కూడా బాలలకు శాపంగా మారుతుంది. పని బిడ్డలను పారవేయడం, పిల్లలను వదలివేయటం బాలలను అమ్మివేయడం మనం నిత్యం సమాజంలో చూస్తూ వున్నాం. ఇలా ఆదరణ రక్షణ కరువైన బాలలను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశ పెట్టినచో వారికి రక్షణ కల్పించేందుకు ఈ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కృషి చేస్తుందని, అలాగే గ్రామంలో వయస్సు రాకముందే వివాహం జరిపే బాలలు వుంటారని ఈ బాలల కోసం చైల్డ్ లైన్ 1098 అనే ఉచిత టెలిఫోన్ నెంబర్ కలదని, అలాగే బాలల ఇబ్బందుల్లో వున్నప్పుడు ఈ నెంబర్‌కు ఫోన్ చేసినచో సంబంధిత డిపార్ట్‌మెంట్ అధికారులు పోలీస్‌వారి సహాకారంతో ఆ బాలలను ఆ కష్టాల నుంచి విముక్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్. శ్రావణి, శాంత కుమారి, కె. స్రవంతి, మాధవి, ఆర్. గాయత్రి, సిహెచ్.శైలజా, యస్‌కె. షబానా, వి. పూజిత, యస్. సుకన్య, డి. సుమలత, కె. ప్రియాంక, యం. పల్లవి, కె. సామ్రాజ్యం, టి. పౌలు ప్రియాంక, యస్. ఆదిలక్ష్మి, (సిఆర్‌యఫ్)లు మరియు బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.



# బాలల రక్షణ అంశాలపై అవగాహన సదస్సు




ది. 18-11-2022న గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం, ఉప్పలపాడు తంగెళ్ళమూడి, అనుమర్లపూడి, కొప్పురావూరు గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో తెనాలి మండలం, హాఫ్ పేట గ్రామంలో తుళ్ళూరు మండలం బోరుపాలెం వడ్డమాను అనంతవరం నెక్కల్లు గ్రామాలలో తాడికొండ మండలం కంతేరు నిడుముక్కల లచ్చన్న గుడిపూడి గ్రామాలలో గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండా వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలల వారోత్సవాలలో భాగంగా బాలల రక్షణ అంశాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వడ్డమాను మహిళా సంరక్షణ కార్యదర్శి డి. ప్రమీళా మాట్లాడుతూ 18 సం॥రాలలోపు వున్న వారిని బాలలు అంటారని ఈ బాలలు వారి కనీస అవసరాల కొరకు తల్లిదండ్రుల మీద ఆధారపడి జీవిస్తారని అయితే కొంతమంది తల్లిదండ్రుల పేదరికం పిల్లలకు శాపంగా మారుతుందని తెలిపారు. బాలల సమస్యలు మనం సమాజంలో అనేక రకాలుగా చూస్తున్నాం. అప్పుడే పుట్టిన పసి పిల్లలను పారవేయడం, కొంతమంది పిల్లలను పెంచలేక (ఆర్థిక స్థోమత లేక) వదిలివేయడం. కొంతమంది బాలలను పనిపెట్టడం మరికొంత మంది పిల్లలను అమ్మివేయడం జరుగుతుంది. ఇలాంటి బాలల పరిస్థితి ఒకేసారి ఆలోచించాలి. మనం నిత్యం బాలల పరిస్థితిని గమనించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనపై వుందని తెలిపారు. అలాగే ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు బాలల కోసం పనిచేసే 1098 చైల్డ్ రైట్స్ గాని 100 పోలీస్ వారికి గాని, ఫోన్ ద్వారా తెలిసిన ఈ బాలలకు రక్షణ కల్పించవచ్చు అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెక్కల్లు గ్రామ (ఆర్.సి.యం హెచ్.యం) విజయ రాణి మాట్లాడుతూ, బాలలపై కుటుంబాలలో పాఠశాలలో హింస మరియు వేధింపులు జరుగుతున్నాయని అవి జరగకుండా చూడాలని తెలిపారు. మరీ ముఖ్యంగా బాలికలపై లైంగిక పరమైన హింస, దాడులు జరుగుతున్నాయని వాటి పట్ల బాలికలకు అవగాహన అవసరమని, క్రొత్త వారితో మాట్లాడేటప్పుడు నాలుగు అడుగుల దూరం వుండి మాట్లాడాలని, అలాగే మంచి స్పర్శకు, చెడు స్పర్శకు గురించి వారికి అవగాహన అవసరమని అలాగే 18 సం॥రాలలోపు ఆడపిల్లలకు వివాహం చేయడం వలన వారు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలకు గురౌతారని బాల్య వివాహాలు జరగకుండా బాలికలకు రక్షణ కల్పించాల్సిన అవసరం వుందని, అలాగే బాలలందరూ పాఠశాలకు వెళ్ళి అందరూ చక్కగా చదువుకునేలా చూడవలసిన బాధ్యత మన అందరిపై వుందని తెలిపారు.

ఒకవేళ మన గ్రామంలో బాల్య వివాహాలు జరిపిన లేక బాలలు ఆపదలోవున్న వెంటనే 1098 చైల్డ్ లైన్ గాని, 100 పోలీస్ వారికి గాని ఫోన్ చేసి తెలిపిన ఆ బాలలను రక్షించి వారి జీవితాలు కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల పంచాయితీ బాలలు మరియు అంగన్‌వాడీ సిబ్బంది మరియు క్రాఫ్ సిబ్బంది యన్. శ్రావణి, శాంత కుమారి, కె. స్రవంతి, మాధవి, ఆర్. గాయత్రి, సిహెచ్. శైలజా, యస్‌కె. షబాన, వి. పూజిత, యస్. సుకన్య, డి. సుమలత, కె. ప్రియాంక, యం. పల్లవి, కె. సామ్రాజ్యం, టి. పౌలు ప్రియాంక, యస్. ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# వేధింపులు హింసపై మహిళ పోలీసులతో గుంటూరులో అవగాహన సదస్సులు




గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామంలో చేబ్రోలు మండలం, శేకూరు గ్రామంలో తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామంలో, తుళ్ళూరు మండలం, బోరుపాలెం, వడ్డమాను, అనంతవరం, నెక్కల్లు గ్రామాలలో తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాలలో గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండా వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బాలిక వేధింపులు మరియు హింసపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అనుమర్లపూడి గ్రామం మహిళా సంరక్షణ కార్యదర్శి కె. సరిత మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికీ అవగాహన అవసరమని, బాలలపై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, వివాహం చేయాలంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని, బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో మీరు వివాహ నిషేద అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేకూరు మహిళా సంరక్షణ కార్యదర్శి జె. ఫణి ప్రవల్లిక మాట్లాడుతూ బాలలపై జరిగే శారీరక వేధింపులు, నిర్లక్ష్యం వేధింపులు, మానసిక వేధింపులు గురించి సభ్యులకు వివరించారు. అలాగే భద్రమైన స్పర్శ, అభద్రమైన స్పర్శ గురించి వివరిస్తూ బాలల శరీర భాగాలలో వ్యక్తిగత భాగాలను మినహాయించి ఇతర భాగాల్లో ఇబ్బంది కలగకుండా తకడం మంచి స్పర్శ అని, బాలల శరీర భాగాలలో పాటు ఇతర భాగాలలో కూడా ఇబ్బంది కలిగించే విధంగా తకడం చెడు స్పర్శని బాలలకు తెలియజేస్తూ, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 గురించి క్లుప్తంగా వివరించారు. బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 181 మహిళా హెల్ప్ లైన్, 100 పోలీసు వారికి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు మహిళా సంరక్షణ కార్యదర్శి టి. జోషి మాట్లాడుతూ బాలలను సమానంగా

చేస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని, బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పని చేద్దామని బాలల పట్ల ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే ధైర్యంగా దగ్గరలో ఉన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వారికి తెలియజేయాలని,



బాలలు ఆత్మ విశ్వాసం, సరైన లక్ష్యసాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికీ అవగాహన అవసరమని, బాలలపై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, వివాహం చేయాలంటే అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని, బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో మీరు వివాహ నిషేద అధికారులకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణా కార్యదర్శి యం. మల్లికా మాట్లాడుతూ బాలలపై జరిగే శారీరక వేధింపులు, నిర్లక్ష్యం వేధింపులు, మానసిక వేధింపులు గురించి సభ్యులకు వివరించారు. అలాగే భద్రమైన స్పర్శ, అభద్రమైన స్పర్శ గురించి వివరిస్తూ బాలల శరీర భాగాలలో వ్యక్తిగత భాగాలను మినహాయించి ఇతర భాగాల్లో ఇబ్బంది కలగకుండా తాకడం మంచి స్పర్శ అని, బాలల శరీర భాగాలలో పాటు ఇతర భాగాలలో కూడా ఇబ్బంది కలిగించే విధంగా తాకడం చెడు స్పర్శని బాలలకు తెలియజేస్తూ, లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం 2012 గురించి క్లుప్తంగా వివరించారు. బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్ లైన్, 100 పోలీసు వారికి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనివాసరావు, కొప్పురావూరు గ్రామ సర్పంచ్ ఆల సాంబశివరావు, తంగెళ్లమూడి గ్రామ సర్పంచ్ జె. కిషోర్ బాబు, అనుమర్లపూడి గ్రామ సర్పంచ్ సుభాషిణి పాములు, శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు, స్రవంతి, మాధవి, శ్రావణి, గాయత్రి, శాంత కుమారి, పూజిత, షబానా, సుకన్య, సుమలత, ప్రియాంక, పల్లవి, సామ్రాజ్యం, పాల్ ప్రియాంక, ఆదిలక్ష్మీ మరియు సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు, హైస్కూల్ సిబ్బంది, పియంసి సభ్యులు, పంచాయితీ వార్డు మెంబర్ మరియు బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

# బాలల హక్కుల వారోత్సవాలు




గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం ఉప్పలపాడు, కొప్పురావూరు, అనుమర్లపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో మరియు చేబ్రోలు మండలం శేకూరు గ్రామంలో, తెనాలి మండలం హాఫ్‌పేట గ్రామములో, తుళ్ళూరు మండలం నెక్కల్లు, వడ్డమాను, అనంతవరం, బోరుపాలెం, తాడికొండ మండలం కంతేరు, నిడుముక్కల, లచ్చన్న గుడిపూడి గ్రామాల్లో మరియు గుంటూరు 21వ డివిజన్ పరిధిలోని కొండ వెంకటప్పయ్య కాలనీ మరియు కృష్ణబాబు కాలనీలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో "బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బాలల సమానత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్రాఫ్ జిల్లా కో–ఆర్డినేటర్ జి. వెంకయ్య మాట్లాడుతూ బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నేటి సమాజంలో బాలలపై లింగ పరమైన వివక్ష ఎక్కువ జరుగుతుందని, కుటుంబాలలో, సమాజంలో సమాన అవకాశాలు ఇస్తూ, అబ్బాయి, అమ్మాయిలను సమానంగా చూడాలని, చిన్నప్పటి నుంచి బాలలకు మంచి విలువలు నేర్పాలని, బాలికలపై రకరకాల వివక్ష జరుగుతుందని, వాటిని నిర్మూలించడానికి అందరం ఒక అడుగు ముందుకేసి బాలల హక్కుల కోసం పని చేద్దామని, బాలలందరినీ కుటుంబాలలో, సమాజంలో మరియు పాఠశాలలో సమానంగా చూడాలని ఎలాంటి కుల, మత, లింగ బేధాలు లేకుండా మరియు ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ పి. రత్నకుమారి మాట్లాడుతూ బాలలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కుటుంబాలలో సమాన అవకాశాలు ఇస్తూ, అబ్బాయి, అమ్మాయిలను సమానంగా చూడాలని, చిన్నప్పటి నుంచి పిల్లలకు విలువలు నేర్పాలని, మన గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉందని, బాలికలపై రకరకాల వివక్ష జరుగుతుందని, వాటిని నిర్మూలించడానికి అందరం ఒక అడుగు ముందుకేసి బాలల హక్కుల గురించి పని చేద్దామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త సుధారాణి మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికీ అవగాహన అవసరమని, బాలలపై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, వివాహం చేయాలంటే అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని, బాల్య వివాహం జరుగుతున్న తరుణంలో మీరు వివాహ నిషేధ అధికారులకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు పాల్ బాబు మాట్లాడుతూ బాలలను సమానంగా చూస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని, బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పని చేద్దామని, బాలల పట్ల ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే ధైర్యంగా దగ్గరలో ఉన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, బాగా నమ్మకమైన వారికి తెలియజేయాలని, బాలలు ఆత్మవిశ్వాసం, సరైన లక్ష్యసాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కె. శ్రీనువాసరావు, కొప్పురావూరు గ్రామ సర్పంచ్ ఆల సాంబశివరావు, తంగెళ్లమూడి గ్రామ సర్పంచ్ జె. కిషోర్‌బాబు, అనుమర్లపూడి గ్రామ సర్పంచ్ సుభాషిణి పాములు, శేకూరు గ్రామ సర్పంచ్ మాతంగా శ్యామల, క్రాఫ్ జిల్లా కో–ఆర్డినేటర్ జి. వెంకయ్య, జయరాజు, స్రవంతి, మాధవి, శ్రావణి, గాయత్రి, శాంత కుమారి, పూజిత, షబానా, సుకన్య, సుమలత, ప్రియాంక, పల్లవి, సామ్రాజ్యం, పాల్ ప్రియాంక, ఆదిలక్ష్మి మరియు సచివాలయం సిబ్బంది, డ్వాక్రా సభ్యులు గ్రామ పెద్దలు, హైస్కూల్ సిబ్బంది, పియంసి సభ్యులు, పంచాయితీ వార్డు మెంబర్ మరియు బాలల పంచాయితీ బాలలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, శేకూరు గ్రామం హైస్కూల్‌లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల చెడు ప్రభావాలు – నివారణ చర్యలపై కిషోరి బాలికలతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు కోకిలిగడ్డ సాహితీ కిరణ్ మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేస్తే దానిని బాల్యవివాహం అంటారని, బాల్య వివాహాలు జరగడానికి ప్రధాన కారణాలు సామాజిక కట్టుబాట్లు, సంప్రదాయాలు, అభద్రతభావం, మేనరికలు, పెద్దవాళ్ళ కోరికలు, పేదరికం, కుటుంబ భారం ఎక్కువమంది ఆడపిల్లలు ఉండటం. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ఫలితాలలో అత్యంత ప్రమాదకరమైనది చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం, దీని ఫలితంగా ప్రసవ సమయంలోనే తల్లి మరియు శిశు మరణించడం, చదువు మధ్యలోనే ఆపివేయటం, వెనకబాటు తనం, అభివృద్ధికి ఆటంకం, గృహహింస, లైంగిక హింసలు పెరుగుతాయని, బాల్య వివాహ నిరోధక చట్టం – 2006 ప్రకారం నేరమని ఈ చట్ట ప్రకారం వివాహంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొన్న వారు ఎవరైనా నేరస్తులని తెలియజేస్తూ, బాల్య వివాహాలను అడ్డుకునేందుకు చట్ట ప్రకారం జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో, ప్రాజెక్టు స్థాయిలో, మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో, పంచాయితీ సెక్రటరీ ప్రతినిధులుగా ఉంటారని, ఎవరైనా బాల్య వివాహాలు చేయాలని చూస్తే వీరికి తెలియజేయాలని, బాల్య వివాహాలు నిర్మూలనలో బాలల పాత్ర చాలా అవసరమని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పిల్లలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని కల్పించి, లక్ష్యంతో చదువుకోవాలని అలాగే పిల్లలు సమ వయస్కుల వారికి అవగాహన కల్పించాలని ఇది మనందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి అందరికీ అవగాహన అవసరమని, బాలలను సమానంగా చూస్తూ, సమాన అవకాశాలు కల్పించాలని బాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు అందరం కలిసి పని చెయ్యాలి, బాలలపై కుటుంబాలలో, సమాజంలో అనేక రకాల వివక్ష, వేధింపులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని, బాలలు ఆత్మవిశ్వాసం, సరైన లక్ష్య సాధన, సమయపాలన పెంపొందించుకొనుట లాంటి జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. బాలలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 181 మహిళా హెల్ప్ లైన్, 100 పోలీసు వారికి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాతంగి శ్యామల, గ్రామ పెద్ద కొక్కిలిగడ్డ కిరణ్, చేబ్రోలు మండలం హెల్త్ సూపర్‌వైజర్ బీబమ్మ, క్రాఫ్ జిల్లా కో ఆర్డినేటర్ జి. వెంకయ్య, ఉన్నత పాఠశాల సిబ్బంది ఎం. సుబ్బారావు, సచివాలయం రాధిక, మహిళా సంరక్షణ కార్యదర్శి ఫణి ప్రవల్లిక, ఆశావర్కర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిబావంతులకు అండగా ప్రభుత్వం



విభిన్న ప్రతిభావంతులైన పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని జిల్లా బాలల పరిరక్షణాధికారి టి. దుర్గా భవాని పేర్కొన్నారు. బ్రాడీపేటలోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుర్గా భవాని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విపులంగా వివరించారు. కార్యక్రమంలో డీసీపీఓ విజయ్‌కుమార్, లీగల్ అడ్వైజర్ వాసంతి, చైల్డ్ లైన్ ఆర్డినేటర్ కె. సమీర్ పాల్గొన్నారు.

# స్నేహపూర్వక ఉన్నతిని సాధించాలి




పెదనందిపాడు గ్రామాల్లో బాల, బాలికల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకోనేలా వారికి అవగాహన కల్పించాలని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ పి. ఫ్రాన్సిస్ తంబి అన్నారు. స్థానిక పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, సచివాలయం సిబ్బందికి గ్రామ, వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీల విధి విధానాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పి. జోసఫ్ తంబి మాట్లాడుతూ కమిటీలు ఏ విధంగా పని చేస్తాయి, సమస్యలు ఏ విధంగా గుర్తిస్తారు. వాటిని ఏ విధంగా పరిష్కరించవచ్చు, భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తీసుకునే చర్యల గురించి వివరించారు. అలాగే గ్రామాల్లో అన్ని శాఖల అధికారుల సహకారంతో పనిచేసే విధానం గురించి వారికి తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి. మనోరంజని, సీడీపీవో వి. సుజాత దేవి, సూపర్‌వైజర్లు ఎండి జరీనా, ఎస్. భారతి, స్టేట్ ఆఫీస్ ప్రోగ్రాం మేనేజర్ సిహెచ్ విజయ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ పి. దుర్గాభవాని, బి. విజయ్‌కుమార్, లీగల్ ఆఫీసర్ బి. వాసంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# బాలల స్నేహపూరిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం




బాలల స్నేహపూరిత గ్రామాలుగా తీర్చిదిద్దడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, బాలల చట్టాలను అతిక్రమిస్తే శిక్షార్హులని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారిణి కేఏవీ పద్మావతి అన్నారు. పూళ్ల సచివాలయం వద్ద బాలల స్నేహ పూరిత గ్రామాలు, బాల్య వివాహాల నియంత్రణ, బాలల హక్కులపై సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామ స్థాయి కమిటీలు ప్రధాన భూమిక కావాలని, పూళ్ల, అన్నేవారిగూడెం పంచాయితీ పరిధిలో బాలికల వివాహంపై పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కావడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టిని సారిస్తుందని చెప్పారు. బాలికలు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సాధించినప్పుడు వారిలో మనోస్థైర్యం అలవడుతుందన్నారు. అంగన్‌వాడీల్లో అందించే పౌష్టికాహారాన్ని భుజించాలని, జంకు ఫుడ్స్‌కు దూరంగా ఉంచాలని సూచించారు.




జిల్లా సచివాలయాల నోడల్ అధికారి పి. రమణ మాట్లాడుతూ బాల్య వివాహాలకు ఉపక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. బాలల సంరక్షణాధికారి కె. సూర్యచక్రవేణి మాట్లాడుతూ బాలల చట్టాలను ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలపై తమకు సమాచారం అందించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. వైద్యాధికారి బి. లీలా ప్రసాద్ మాట్లాడుతూ పూళ్ల పీహెచ్‌సీ పరిధిలో చిన్న వయస్సులోనే వివాహాలు, గర్భిణులు కావడంతో ప్రాణప్రాయ పరిస్థితికి తెచ్చుకుంటున్నారని వివరించారు. 18 ఏళ్ల నిండిన తర్వాతనే వివాహం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎల్ఎన్‌వీ రాఘవన్, వైద్యురాలు కళ్యాణి, ఈఓ సూర్యకుమార్, ఎంపీహెచ్ఈఓ కిషోర్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది, బాలికలు, టీచర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహ వ్యవస్థను అంతం చేద్దాం పై రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం




ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడలోని బందర్‌రోడ్ హోటల్ మురళీ ఫార్ట్యూన్‌లో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ సమీక్ష సమావేశం చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్, సార్డ్స్, రోప్స్, చిల్డ్రన్ బిలీవ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ జె. రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ ఆధారిటీ మెంబర్ సెక్రటరీ యం. బబిత, ఎ.పి.సి.ఐ.డి. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి కె.జి.వి. సరిత గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. చిల్డ్రన్ బిలీవ్ ఇంటర్ నేషనల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ బిలింద బెర్నెట్, చిల్డ్రన్ బిలీవ్ కంట్రీ డైరెక్టర్ నాన్సీ జె అనేబల్, కంట్రీ ప్రోగ్రామ్ మేనేజర్ లావణ్య అతిధులుగా పాల్గొన్నారు.

చిల్డ్రన్ బిలీవ్ కంట్రీ ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీమతి నాన్సీ జె అనేబర్ మాట్లాడుతూ చదువుకోవటానికి అడ్డంకులు గురించి వాటిని ఏ విధంగా అధికమించాలో మొదలైన విషయాలు గురించి వివరించారు. అలాగే గ్రామస్థాయిలో ముఖ్యంగా నాలుగు రకాలు పద్ధతులలో 1. ఆరోగ్యం 2. చదువు 3. సమాజం 4. సమానత్వలపై కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అలాగే భారతదేశంలో చిల్డ్రన్ బిలీవ్ 5 సంస్థల పార్టనర్‌షిప్‌తో వర్క్ చేస్తుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ బిలీవ్ ఇంటర్ నేషనల్ ఆఫీసర్ డా॥ బిలింద బెనెట్ మాట్లాడుతూ గ్రామస్థాయిలలో చాలా కుటుంబాలు కడు పేదరికంలో జీవిస్తున్నారని ఇప్పటికి కూడా కరెంట్ సదుపాయం గానీ, పాఠశాలలో వసతులు కానీ, కనీస వసతులు కూడా కల్పించలేకపోతున్నారని, అటువంటి పరిస్థితుల్లో బాలలు జీవితాలు నలిగిపోతున్నాయని అటువంటి బాలల కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ డా॥ జె. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒక బాలిక బాల్య వివాహనికి ఎందుకు గురికావాల్సిన వస్తుంది అది ఎలా నివారించాలి అని తెలియజేశారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహలు చేసే విషయంలో మొదటి స్థానంలో వుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా చేయాలని ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీస్ ఆధారిటీ మెంబర్ సెక్రటరీ ఎమ్. బబిత మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎందుకు జరుగుతున్నాయని కీలకమైన కారణాలను వేతికేందుకు రీసెర్చ్ స్టడీ చేయవలసిన అవసరత ఉన్నదని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని చాలా గ్రామాలలో, పట్టణాలలో సర్వ సాధారణంగా బాల్య వివాహాలు జరిగిపోతున్నాయని తెలియజేశారు. బాల్య వివాహాలు నివారించే క్రమంలో నిందితులకు సహాకరించే విధంగా రాజకీయ జోక్యం జరగకూడదని తెలియజేశారు. బాలల హక్కుల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలు కీలకమైన కారణాలు పరిశీలించి బాల్య వివాహా నివారణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.ఐ.డి. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీమతి కె.జి.వి. సరిత మాట్లాడుతూ భారతదేశంలో బాల్య వివాహాలు జరిగిన ఘనాంకాలలో ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంగా నిలిచిందని, ఈ రాష్ట్రంలో 29.3% బాల్య వివాహాలు జరిగాయని తెలిపారు. దీనిలో కొన్ని రిపోర్ట్ అయినవి కొన్ని రిపోర్ట్ కానివి చాలానే వుంటాయని అభిప్రాయపడ్డారు. బాల్య వివాహాల నివారణపై కొన్ని కేస్ స్టడీలు వివరించారు. అలాగే బాల్య వివాహాలు నిషేదానికి తనవంతు కృషి చేస్తామని చెప్పారు. బాల్య వివాహాల నిలుపుదలలో సంస్థలు పాటించవలసినటువంటి సలహాలు అందించారు.




ఈ కార్యక్రమంలో రెండవ సెషన్‌లో చైల్డ్ మ్యారేజీలపై ప్యానల్ చర్చలు నిర్వహించారు. ప్యానల్ సమన్వయ కర్తగా డాక్టర్ మమత రఘువీర్, ప్యానల్ సభ్యులుగా రంజిని కె. మూర్తి, రమేష్ రెడ్డి, గెడ్డం ఝాన్సీ, మీరా రాఘవేంద్రలు పాల్గొన్నారు. రంజిని కె. మూర్తి, కన్సల్టెంట్ & రీసర్చ్, ఉమెన్ & డెవలప్‌మెంట్ వారు మాట్లాడుతూ పరిస్థితులు బట్టి బాల్య వివాహాలు దగ్గరి సంబంధాలతో 33% ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయని అలాగే డామినేట్ కేజిస్ ఇంటర్ సెక్షనాలిటీ కొన్ని ఆంధ్రప్రదేశ్‌లో రోల్స్ వుండాలని తెలిపారు. అలాగే కొన్ని రికమెండేషన్స్ ప్రభుత్వం నుండి రావాలనీ చైల్డ్ మ్యారేజెస్ జరగటానికి గల కారణాలను తెలిపారు. ప్యానల్ సభ్యులు అందరూ కూడా వారి అభిప్రాయాలను తెలియజేశారు.

క్రాఫ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ పి. ఫ్రాన్సీస్ తంబి, సార్డ్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఆర్. సునీల్ కుమార్, రోప్స్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ధనశేఖరన్ లు కార్యక్రమ సంధానకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రతినిధులు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రోటెక్షన్ యూనిట్ ప్రతినిధులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు, బాలల హక్కుల సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత




ప్రజాస్వామ్యంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. కల్టెరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినం-2022 మరియు మహిళలు, బాలికలపై హింస నిర్మూలన కోసం ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక చట్టాలు వలన దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు తగ్గాయని, కానీ సామాజికంగా వెనుకబడిన ప్రాంతాల్లోను, కులాల్లోను, బాలలు, మహిళలపై అక్కడక్కడ మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. విద్యావంతులైతేనే మానవ హక్కులపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిరక్షించుకోగల్గుతారని ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళా సాధికారత వలన మహిళల హక్కులు పరిరక్షించటం సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాల లబ్ధిని ముఖ్యంగా పేదలందరికీ ఇళ్ళు పథకంలో ఇంటి స్థలాల పట్టాలను సైతం మహిళ పేరుతోనే అందిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంగా, గౌరవంగా, జీవించే హక్కును కల్పించేందుకు 1948లో ఐక్యరాజ్యసమితి 48 దేశాల ఏకగ్రీవ తీర్మానంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినంగా ప్రకటించటం జరిగిందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగితే బాధితులు జాతీయ స్థాయిలో జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను, జిల్లా స్థాయిలో జిల్లా మానవ హక్కుల కోర్టులో ఫిర్యాదు చేయవచ్చన్నారు. వీటిని విచారించి ఉల్లంఘనలు జరిగినట్లు నిరూపణ అయితే నష్టపరిహారంతో కూడిన ఆదేశాలను కమిషన్ జారీ చేస్తుందన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు మాట్లాడుతూ పొరుగు వారి హక్కులను పరిరక్షించాలని ప్రతి ఒక్కరు పరివర్తన పొందటం ద్వారా సమాజంలోను, రాష్ట్రంలోను, దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరగవన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినం 2022 సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ బహుమతులను అందించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని, జిల్లా వైద్యారోగ్యశాక అధికారిణి డా. సుమయా ఖాన్, స్టేఫ్ మేనేజరు రాధిక, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డా॥ పి. ఫ్రాన్సిస్ తంబి, గుడ్ షఫర్డ్ కాన్వెంట్ డైరెక్టర్ సిస్టర్ వినరసి, ప్రాజెక్టు డైరెక్టర్ లతా, మహిళ బాలల సంరక్షణ స్వచ్ఛంధ సేవ సంస్థల ప్రతినిధులు, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.










Training on different themes for


Training on different themes for



























**BOOK POST**
(Private Circulation Only)

**To.**

Published by :
**CHILD RIGHTS ADVOCACY FOUNDATION - CRAF**
# 43-79-21, SF4, Vasavi Nilayam, Mounika
Vidyalayam Road, Ajithsingh Nagar, VIJAYAWADA - 15.
If undelivered please return to above Address